ఆశాల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 22, అక్టోబరు 2024 — 8 పేజీలు

పోలీసు అమరవీరుల ధైర్యం, నిబద్ధత, అంకితభావం...

సురక్షితమైన సమాజం

కలెక్టర్ శ్రీధర్ చామకూరి. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి: పోలీసు అమరవీరుల ధైర్యం నిబద్ధత అంకిత భావాల వలన సురక్షితమైన సమాజం నిర్మించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఘనంగా నివాళులను అర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని, త్యాగాన్ని స్మరించుకోవ డానికి,

-5లో

ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశం

విశాలాంధ్ర-కడప : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు.

'భూ'స్మాసురహస్తం !

- రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణ
- కబ్జాపర్వం తెలిసినా..చేష్టలుడిగిన యంత్రాంగం
- ఫిర్యాదులున్నా..భూ ఆక్రమణదారులపై చర్యలు శూన్యం

ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు..అక్రమార్కుల కళ్లు మెరిసిపోతాయి. అవి వారిని అయస్కాంతంలా లాగేస్తాయి..విలువైనదా.. ఆక్రమణకు అనువైనదా..అన్నదే వారికి ముఖ్యం. విలువైన భూములను కొల్ల గొట్టేందుకు 'భూ' చోళ్ల అవతారమెత్తారు. ప్రభుత్వ భూములపై 'భూ'స్మాసు రహస్తం మోపుతున్నారు.

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల మండలం వైకోడూరు గ్రామ సమీపంలో 756-2 సర్వే నెంబరులో సుమారు 494 ఎకరాల్లో ప్రభుత్వ కొండ ప్రాంతం ఉంది. ఈ కొండ భూమిని గత కొన్నేళ్లుగా కొందరు అక్రమార్కులు చదునుచేసుకొని వ్యవసాయ భూమిగా మార్చుకున్నారు.ఎర్రగుంట్ల మండల రెవెన్యూ యంత్రాంగం గతంలో కొందరికి డికెటి పట్టాలను

-3లో

వీరజవాన్‌కి కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు - గాలిలో మూడు రౌండ్లు కాల్పులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ఛత్తీస్ గడ్ మావోయిస్టులు దాడిలో కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవకంటి రాజేష్ (35) 2007 బ్యాచ్ ఐటిబిపీలో జవాన్ గా పనిచేస్తూ 18 తేదీన ఛత్తీస్ గడ్ లోనే అబూజ్ మడ్ ప్రాంతాల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలి కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి పంచాయి తీలోని పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి రాజేష్ జవాన్ సహా ఐటీబీపీ ఇండోటిబెటన్ పోర్ట్ బొర్డర్ పోలీస్ దళానికి ఇద్దరు మరణించారు. మరో ఇద్దరు పోలీసులు సిబ్బంది గాయపడ్డారు. ఐటీబీపీ బిఎస్ఎఫ్ (సరి హద్దులు భద్రత దళం) డిఆర్ జి జిల్లా రిజర్వు గార్డ్ దళం ధర్బెద ప్రాంతం లో సంయుక్తంగా మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ నిర్వహించి శనివారం మధ్యాహ్నం సమయంలో నారాయణ పూర్‌కు తిరిగి వస్తుండగా కోడ్డియార్ గ్రామంలో వద్ద ఐఈడీ పేలుడు సంభవించింది మృతులను ఆంధ్రప్రదేశ్ లోనే వైఎస్ఆర్ కడప జిల్లా చెందిన బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి రాజేష్ 35) మహారాష్ట్రలోనే సీతారాజిల్లాకు చెందిన అమర్ పన్వర్ (35) గుర్తించారు. వీరిద్దరిలో ఐటిబీపిలోని 53వ బెటాలియన్‌కు చెందిన వారు గాయపడి ఇద్దరు నారాయణపూర్ జిల్లా పోలీస్ రిజర్వ్ గాడ్ దళానిచ్చే చెందినవారుగా వారికి చికిత్స కొనసాగుతోందని వారి ఆరోగ్యం పరిస్థితి నిలకట్టుగా ఉందని అధికారులు సమాచారం తెలిసింది. ఈనెల 4 అబ్బుజ్ మడ్ ప్రాంతంలో భద్రత దళం భారీగా ఆపరేషన్ నిర్వహించారు. రెండు నెలల క్రితమే స్వగ్రామం వచ్చి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కొడవటికంటి జానయ్య తల్లి, బాలమ్మ మూడో సంతానం చిన్న కుమారుడు రాజేష్ జవాన్ గా 2007 బ్యాచ్ లో ఉద్యోగం పొందాడు. ఆయన చివరి మాట తన భార్య స్వాతితో మాట్లాడడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు రెండో కుమార్తె మరో అబ్బాయి కావడంతో హఠాత్తుగా

-2లో

సెల్ టవర్ నిర్మాణం వద్దంటూ కమిషనర్‌కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : సింగపూర్ టౌన్షిప్ లో పార్కు స్థలం, ఓపెన్ స్పేస్ కు కేటాయించిన స్థలంలో కార్పొరేషన్ కు సంబంధం లేకుండా ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణం చేపడుతుండటం దారుణమని, వెంటనే ఆ పనులను నిలుపుదల చేసి స్థానికంగా చేసుకున్న అగ్రిమెంట్లను రద్దు చేయాలని, అక్రమాలకు పాల్పడిన సమందేకుల పైన తగు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి యన్ వెంకట శివ, నాయకులు పి మల్లికార్జున లు కోరారు. సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగపూర్ టౌన్షిప్ లేఔట్ లో కార్పొరేషన్ పరిధిలోని 10 శాతం ఓపెన్ స్పేస్ లో టౌన్షిప్ కమిటీ వారు సేల్ టవర్ నిర్మాణదారులు అగ్రిమెంట్ చేసుకుని అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఆ స్థలంలో పార్కును నిర్మించాల్సి ఉందన్నారు. సెల్ టవర్ అక్రమ నిర్మాణ వ్యవహారంపై తగు విచారణ చేపట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. సెల్ టవర్ నిర్మాణ నిలుపుదలకు సిటీ ప్లానింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎగువగొట్టివీడు విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎగువగొట్టివీడు హైస్కూల్ విద్యార్థులు కె.రెడ్డి ప్రియ, పి.సునీల్ కుమార్ నాయుడు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాలు జె.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ఎయిడె డ్ హైస్కూల్ బయనపల్లి, కడపలో ఈనెల 21 వతేదీ సోమవారం జరిగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు కె.రెడ్డి ప్రియ (10 వ తరగతి) అండర్ 17 విభాగంలో , పి.సునీల్ కుమార్ (7వ తరగతి) అండర్ 14 విభాగంలో స్టాండ్‌బైగా ఎంపిక య్యారన్నారు. వీరి ఎంపి క పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాలు వెంకట్రామిరెడ్డి,వ్యాయామ ఉపా ధ్యాయులు శ్రీనువాసులు,ఉపాధ్యాయ బృందం హర్షంవ్యక్తం చేశారు.

దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో కామాంధుడు చేతిలో బలి అయినటువంటి దస్తగిరమ్మకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బద్వేలు లోని భారతీయ జనతా పార్టీ నాయకులు అందరితో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే లక్ష్మీనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటువంటి దుర్మార్గులను, సభ్య సమాజంలో తిరగకుండా చేయాలని , వారికి కఠినమైన శిక్షలు వెంటనే అమలు చేయాలని కోరాడు. ఈ ఘటనపై బిజెపి రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పు ద్వారా వెంటనే శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుందన్నారు. బాధితుల కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఘటనపై నింది తుడికి అత్యంత కఠినమైన శిక్ష పడే విధంగా చేయాలని ఎస్పీ గారిని కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్టి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల రామ కృష్ణారెడ్డి గారు, స్థానిక బిజెపి నాయకులు కు ప్పాల నరసింహులు, ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య, రామయ్య, మల్లెం కొండ రాజు,అట్లూరు మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి గారు, మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా శ్రేయస్సు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అసాంఘిక, అప్రజాస్వామిక శక్తులను అణిచివేసే ప్రయత్నంలో ప్రాణాలను సైతం తృణప్రాయంగా ధార పోసి, ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారు. దేహం ముక్కలవుతున్న దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ 1959 అక్టోబర్ 21న దేశ సరి హద్దుల్లో 10 మంది పోలీసు సాయుధ ధళ సభ్యులు వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. అనునిత్యం ప్రజల ప్రాణాలు ఆస్తులను రక్షించడంలో వారు అనుసరించే చట్టాన్ని చూపించే నిస్వార్థతను, ధైర్యాన్ని సమాజంలో మనం కూడా అనుసరించాలి.

ఆశాల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారానికై సమరశీల పోరాటాలకు సిద్ధమని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి లోని వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాయింట్ డైరెక్టర్ అనిల్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల కు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ,పెన్షన్ 10 వేలు ఇవ్వాలని ఆశాలను పర్మినెంట్ చేయాలని, ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం ఉత్తీర్ణత పొందిన వారికి ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న అలవెనుసులు ఇవ్వాలని, సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మేటర్నిటీ సెలవులు ఇవ్వాలని, 10 లక్షల ఉచిత గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆశాలకు సంబంధం లేని పనులు చేయించ రాదని ఏ.ఎన్. సి టార్గెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడి నాలుగు నెలలు అవుతున్న ఆశాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వంలో కదలిక రాకపోవడం దుర్మార్గమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల సందర్భంగా ఇచ్చినహామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధమవు తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏ ఐ టి యు సి కడప జిల్లా నాయకులకు చంద్రశేఖర్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి సుభాషిణి ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ ,కే. కల్పన, వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ, కోశాధికారి సి. అమ్ములు జిల్లా ఉపాధ్యక్షులు శోభారాణి, సుధారాణి, మంజుల, అనిత,చిన్న అనసూయ, నారాయణమ్మ ,దేవి, డోరతి, కరుణామణి, లోకేశ్వరి, లక్ష్మీనరసమ్మ, ముకుంద, సరళ, బాల కుళాయమ్మ,, కళ్యాణి, శ్రీదేవి,కడప జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన 24 గంటల లోపే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కేసు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది. ఈ ఘటన పై దుష్ప్రచారాలు చేసి ఎలాంటి రాజకీయాలు చేయకండి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తాము. ఇప్పటికే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బుజ్జా రోషన్న గారితో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి చేయడానికి అవసరమైతే ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నేరస్తుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని కోరడం జరిగింది. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు పెట్రోలింగ్ వాహనాలను పెంచాలని పోలీసు వారిని కోరడం జరిగింది.

వీరజవాన్‌కు కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి) మరణం వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. గ్రామమంతా విషాద చాయిలు అలుముకున్నాయి. ఆయన మృతదేహాన్ని ఛత్తీస్ గడ్ గవర్నర్, ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కన్నీటి వీడ్కోలను చేపట్టారు. ఆయన సొంత గ్రామంలో కన్నీటి వీడ్కోలతో,అంత్యక్రియ చేపట్టారు. కడప పార్లమెం ట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, మాజీమంత్రి డిఎల్ రవీంద్ర రెడ్డి, కేంద్ర ఆర్మీ కమాండర్, ఆఫీసర్ తేజ వీరు సింగ్, మైదుకూరు డిఎస్పి, రాజేంద్రప్రసాద్, బద్వేల్ ఆర్డిఓ, చంద్ర మోహన్, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, దామోదర్ ఎంపీడీవో, వెంగముని రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్, జాన్సన్ సాంబశివారెడ్డి, బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్, వివిధ పార్టీ నాయకులు, వీర జవాన్ బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్‌రెడ్డి నివాళి: మండలంలోని తోట్లపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి జానయ్య బాలమ్మ మూడో కుమారుడు, కొడవటికంటి, రాజేష్ (35) జవాన్ విధులు నిర్వహిస్తూ, ఛత్తీస్ గడ్ మావోయిస్టులు అమర్చిన ఐఈ డి బ్లాస్టింగ్ బాంబ్ పేలి మృతి చెందిన వీర జవాన్ కు కడప ఎంపీ అవినాష్ రెడ్డి మృతదేహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాజేష్ ఆయన దేశం కోసం పోరాటం చేస్తూ, మావోయిస్టుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరునికి రాజేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాజేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడపపార్లమెంట్ సభ్యునిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒక లేఖ రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నానని ఆయన తెలిపారు. అనంతరం, బ్రహ్మంగారిమఠం పార్టీ నాయకులు కార్యకర్తలు రాజేష్ మృతదేహానికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి , మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి , ఆర్డీవో చంద్ర మోహన్, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక సర్పంచ్, రాయపరెడ్డి లక్ష్మీదేవి ముడమాల పోలిరెడ్డి యపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సాంబశివారెడ్డి, పూజ శివయాదవ్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో ప్రేమోన్మాది చేతిలో దారుణంగా హత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి. దస్తగిరమ్మపై కిరాతకంగా దాడి చేసి చంపిన నిందితుడు విగ్నేష్ కి కఠిన శిక్ష అమలు పరిచేలా చంద్రబాబు నాయుడు పోలీసు శాఖ వారిని ఆదేశించారని, అలాగే వారి కుటుంబానికి తమవంతుగా ఒక లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.

వార్డు వెల్ఫేర్,ప్లానింగ్, శానిటేషన్ సెక్రెటరీస్‌లతో సమీక్ష

విశాలాంధ్ర - బద్వేలు : వార్డు వెల్ఫేర్ ,ప్లానింగ్ , శానిటేషన్ సెక్రెటరీస్ లతో పురపాలక కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పెన్షన్లు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చేయడం సంక్షేమం అభివృద్ధి కార్యదర్శుల ప్రథమ కర్తవ్యమని కమీషనర్ తెలిపారు. శానిటేషన్ సెక్రటరీ లు పారిశుధ్యపనులు నిరంతరం పర్యవేక్షిస్తూ పట్టణం పరిశుభ్రంగా వుండేలాకృషిచేయాలన్నారు రోడ్ల పైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించి అవసమైతే జరిమానా కూడా విధించాలని తెలిపారు. బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ లేని కట్టడాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ లేఔట్ లలో ఇంటి నిర్మాణాలు తొందరగా పూర్తి అయ్యేలా సెక్రటరీ లు అందరూ కృషి చేయాలన్నారు. అన్నీ విభాగాల సెక్రటరీలు అందరూ కూడా సచివాలయం కి సంబందించిన పూర్తి వివరాలతో మైక్రోప్లాన్ తయారు చేయాలన్నారు.పురపాలక సంఘానికి చెల్లించవలసిన అన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమీషనర్ తో పాటుటౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ , పాల్గొన్నారు.

వివాహ వేడుకలు హాజరైన కడప ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : కడప అమీన్ దర్గా షాదీఖానాలో సోమవారం జరిగిన ఒంటిమిట్ట కుచెందిన షేక్ ఇనాయితుల్లా కుమారుని వివాహానికి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పొలిటి బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి నాయకులు కొమర వెంకట నరసయ్య, శ్రీహరి, డాక్టర్ శివ, నరసింహులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర –కడప : కడప మండలం కడప వ్యవసాయ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం – 2005 పై మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ వి సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై పూర్తిగా అవగాహన కల్పించి వివిధ సెక్షన్లను వివరించారు. సెక్షన్ 6,7 (1)ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం కార్యాలయం ఆవరణంలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు . ఇందులో పౌర సమాచార అధికారి పేరు, హోదా మరియు మొబైల్ నెంబర్, సహాయ పౌర సమాచార అధికారి పేరు ,హోదా మరియు మొబైల్ నెంబర్ ,అప్పిలేట్ అథారిటీ అధికారి పేరు, హోదా మరియు మొబైల్ నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలియజేశారు. సెక్షన్ 7లో కాల పరిమితిని కూలంకషంగా వివరించడం జరిగింది. సెక్షన్ 8,9 లలో బహిర్గతం నుండి మినహాయించబడిన సమాచార వర్గాలను వివరించారు. సెక్షన్ 19 (1) ప్రకారంపై స్థాయి అధికారులకు అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు సెక్షన్ 20(1)(2)ప్రకారం సమాచారం పూర్తిస్థాయిలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచారాధికారిపై జరిమానా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు .సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులకు సదరు దరఖాస్తు బదలాయించవచ్చు అన్నారు. రిజెక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉందన్నారు. కావున కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత సంబంధించిన సమాచార అధికారిపై ఉందన్నారు. ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకుని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు ,సంస్థల నుండి పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

ఎల్లయ్యను దాతలు ఆదుకోవాలి

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె గ్రామం నకు చెందిన ఎల్లయ్య డ్రైవర్ గా జీవనోపాధి సాగించే వారు. ఇటీవల 6నెలలనుండి. షుగర్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ రిమ్స్ కడప హాస్పిటల్ నందు చేరాడు. అక్కడ వైద్యులు వైద్యపరీక్షలు చేసి బ్లడ్ లో ఇన్ఫెక్షన్ ఎక్కువ గా ఉంది. ఎడమకాలు మోకాలి భాగం నుండి క్రింది భాగం ఓవర్ ఇన్ఫెక్షన్ ఉంది అని కాలు టిబీయా భాగం తొలగించారు. ప్రస్తుతం గత 10రోజులు నుండి మళ్ళీ కుడికాలు కూడా ఓవర్ బ్లడ్ ఇన్ఫెక్షన్ అయింది. రిమ్స్ లో ఆంటిబయోటిక్ ఇంజక్షన్ లతో చికిత్స పందుతున్నారు. ఈరోజు డాక్టర్స్ ని సంప్రదించగా ఆ కాలు కూడా తీయాలి అని చెప్పారు. రిమ్స్ వైద్యులు. సిమ్స్ కూడా వెళ్లారు వారుకూడ కాలు తొలగించాలి అని చెప్పడం తో ఎల్లయ్య ప్రస్తుతం రిమ్స్ లో నే వైద్యం చేపించుకోవాలి అని ఉన్నారు. ఇతనికి కుటుంబపోషణ చాలా చాలా ఇబ్బంది కరంగా ఉంది. ముఖ్యంగా ఇలాంటి వారికి త్వరిత గతిన పింఛన్ వచ్చేలా అధికాలు చూడాలి అని, మూడు చక్రాల స్కూటర్ వచ్చేలా అధికారలు సహాయం చేయాలి అని ఎల్లయ్య కోరుకొంటున్నారు. డ్రైవర్ వృత్తికూడా చేసుకోలేను కాబ్బటి నేను నా ముగ్గురి ఆడాపిల్లలను నాభార్య ను పోసించుకోవాలి కుటుంబభారం కష్టం గా ఉంది అన్నారు.

పోలీసు అమరవీరులకు మంచూరు ఘననివాళి

విశాలాంధ్ర –అట్లూరు : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బంది చేసే త్యాగాలు మరువలేనివని బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మంచూరు సూర్యనారా యణ రెడ్డి ఒక ప్రకటనలో కొనియా డారు. ఈ క్రమంలో అమరులైన పోలీసులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తున్నాను. నేడు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిబ్బంది సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు వ్యక్తిగత జీవితం కంటే తమ విధులకు ఎక్కువ సమయం కేటాయిస్తూ ఉంటారని విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పోలీసు శాఖ సమర్థంగా పని చేసేలా చూస్తోందని చెప్పారు .పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ

అనాధ వృద్ధుడిని ఆశ్రమానికి తరలింపు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : అనాధ వృద్ధుడి దీనస్థితిని చూసి చలించిన కమలా పురం ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి సదరు వృద్ధుడిని ఎర్రగుంట్ల మండల పరిధి తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమానికి తీసుకెళ్లి మానవత్వాన్ని చాటుకున్నారు. కమలాపురం నగర పంచాయతీ సరస్వతి జూనియర్ కళాశాల వద్ద అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని గమనించిన ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి వెంటనే స్పందించి అభి ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు సమాచారం అందించారు. వారి సహకారం తో వృద్ధుడిని అనాధ ఆశ్రమంలో చేర్పించడం పట్ల పలువురు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డిని అభినందిస్తున్నారు. ఆశ్రమ నిర్వాహకులు ఎద్దుల నాగేంద్ర అనాధ వృద్ధుడుని అక్కున చేర్చుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ విజయబాబు, సభ్యులు పాల్గొన్నారు.

డిఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : కడప డిఎస్పీ వెంకటేశ్వర్లును ఒంటిమిట్ట టిడిపి నాయకులు ఈశ్వ రయ్య అడ్వకేట్ రామదాసులు సోమవారం కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందించారు.

అర్హులారా..అందుకోండి పింఛను

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అర్హులైన వారికి పింఛన్లు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. డిసెంబరు నాటికి ఎంపికలు పూర్తిచేసి వచ్చేఏడాది జనవరి నుంచి నగదు అందించేందుకు ప్రణాళిక వేసింది. అందులో భాగంగా దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినవారి వివరాలు సేకరించాలని సూచించింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు కసరత్తు ప్రారంభించనున్నారు. నవంబరు నుంచి దరఖాస్తుల నమోదు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ నెలలోనే తనిఖీలు చేపడతారు. అర్హులు, అనర్హుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. గ్రామసభల దృష్టికి తీసుకెళతారు. అభ్యంతరాలు వస్తే పరిశీలించి సరిచేస్తారు. డిసెంబరు నెలాఖరు నాటికి ఎంపికలు పూర్తి చేయనున్నారు. 50రోజుల ప్రణాళికలో భాగంగా ఈ ప్రక్రియ సాగనుంది. ప్రస్తుతం 14 రకాల పింఛన్లు అందిస్తున్నారు.ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో 3713 మందికి పింఛన్లు అందుతుండగా రూరల్ పరిధిలో 5502 మంది లబ్ధి పొందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులై పింఛన్‌కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో చాలా మందిని పక్కనపెట్టారు. అప్పటి నాయకులు చెప్పినవారినే లబ్దిదారులుగా పరిగణించారనే ఆరోపణలు ఉన్నాయి. వీరందరికి ఇప్పుడు అవకాశం కలుగనుంది.

'భూ'స్మాసురహస్తం !

(మొదటి పేజీ తరువాయి) కూడా మంజూరు చేసింది. రాజకీయ పార్టీలకు చెందిన శ్రేణులు భూదందాకు తెరలేపారు. అక్కడ జరుగుతున్న భూకబ్జా వ్యవహారం ఎర్రగుంట్ల మండల రెవెన్యూ యంత్రాంగానికి తెలియనిది కాదు. ఏ కారణం చేతనో చోద్యం చూస్తూ ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. భూదందా పరాకాష్టకు చేరుకుంది. ఆక్రమణలు ఈనాటివి కావు కొన్నేళ్లుగా జరుగుతున్న తంతే. ఇక్కడ సుమారు 170 ఎకరాల వరకు ఆక్రమణలకు గురైంది. బోర్లు తవ్వారు, విద్యుత్‌కనెక్షన్లు కూడా తీసుకున్నారు. ఆక్రమణదారులు జేసీబీ యంత్రాల సాయంతో కొండను చదునుచేశారు. కొండ కనిపించకుండా పోయింది. మొత్తం చదును అయింది. పశువులు, మేకల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి 756-1 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమిని 95సెంట్లు అండ్లూరు నరసింహారెడ్డి, 1.50ఎకరాలు ఓబుల్‌రెడ్డి గారి అక్కయ్య పేరున డికెటి పట్టాలు ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే ఈతంతు జరిగినట్లు తెలుస్తోంది. కొండను తవ్వి చదును చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వందల ఎకరాలను కబ్జా చేశారు. జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి భూబకాసురుల భరతం పట్టాలని పలువురు కోరుతుండగా మరికొందరు ఈ వ్యవహారంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోవడంతో పాటు రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదుచేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

స్మశాన వాటిక ఆక్రమణలపై సర్వే

విశాలాంధ్ర –సుండుపల్లె: హిందువుల స్మశాన వాటిక ఆక్రమణలకు గురవుతోందని మండల కేంద్రానికి చెందిన గుగ్గిళ్ల కృష్ణయ్య స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకు సర్వేయర్ లు కీర్తన, జగదీష్, వీఆర్వో జయలక్ష్మి లు సోమవారం సర్వే నిర్వహించారు. స్మశాన వాటిక స్థలానికి హద్దులు ఏర్పాటు చేశారు. అలాగే వంక పరం పోగు స్థలాన్ని గుర్తించారు. 1 ఎకరా 64 సెంట్లు స్మశాన వాటిక స్థలం ఉందని తెలియజేశారు. స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల మహిళా నాయకురాలు రెడ్డి రాణి, పాల్గొన్నారు.

పోలీస్ అమర వీరులకు ఘనంగా నివాళి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గీతాశ్రమం నందు సోమవారం నాడు పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల నుంచి ర్యాలీగా శివాలయం సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి కొవ్వొత్తులతో చేరుకొని ఘణంగా నివాళులు అర్పించారు. విధి నిర్వహణ అడుగులలో ఊపిరి త్యాగంగా నీవు చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి అర్పించిన నీ ప్రాణ త్యాగ నిరతి ఈ సమాజం ఎన్నటికి మరిచిపోదని త్యాగమూర్తులను స్మరించుకుందాం అమర పోలీస్ వీరులకు నివాళులు అర్పిస్తాం అనే నినాదాలతో వారికి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ, కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ఎన్‌సీసీ మాస్టర్ దావీద్ మరియు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

In The Court Of The Hon'ble IV th Addl Dist Judge: Kadapa

M.V.O.P.No. **243/2022**

Mallisetty Nagarjuna -Petitioner

VS

R.Venkatesh, S/o Venkata Ramana, Aged about 23 years, Driver of the car, R/o D.No.6/2, Peddagollapalli (vill.), H/o Chinnagollapalli, T.Sundupalli, Annamayya Dist.

- Respondant No.3

Notice

ఇందుమూలముగా తెలియజేయడమే మనగా వాదికి, పై ప్రతివాది యొక్క కారు ఆక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, వాది ప్రతివాదిపైన దాఖలుచేసిన పిటిషను వాయిదా 21-11-2024వ తేదిన వున్నది. కావున పై ప్రతివాది 21-11-2024వ తేదిన ఉదయం 10-30 గంటలకు వకీలు ద్వారా గాని, లేక ఖుద్దున గానీ పై కోర్టు నందు హాజరైఆక్షేపణలు వున్నయడల తెలుపుకోవలెను. లేనియడల పరోక్షముగా తీర్మానించబడును.

యం. రామాంజనేయ రెడ్డి,
టి. శ్రీనివాసులు రెడ్డి
అడ్వకేట్స్, కడప

ఉచిత బస్సు హామీ ఏమైంది?

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు రాష్ట్ర మహిళలను నమ్మించి మోసగించడం అన్యాయం అని, అధికారంలోకి వచ్చేదానికి అనేక హామీలను ఇచ్చి మహిళలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించడం చాలా బాధాకరమని పీసీసీ సభ్యులు అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్వర్ పోరుమామిళ్ల నుంచి మైదుకూరు వెళ్లే ఆర్టీసీ బస్సులో తోటి మహిళ ప్రయాణికులతో కలిసి అమగం పల్లె వరకు ప్రయాణం చేసి, ఉచిత బస్సు హామీని ఎప్పుడు నెరవేరుస్తారని! కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, ఆ రాష్ట్రాల్లో అమలవుతున్న, ఉచిత బస్సు పథకం మీరు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఎన్నికల సందర్భంగా, కూటమి పార్టీలు ప్రధానంగా మహిళలకు 3 హామీలు ఇచ్చాయి. అందులో ముఖ్యంగా ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం లాంటి హామీలతో మహిళలను నమ్మించి, కూటమి పార్టీలకు ఓట్లు వేసేటట్లు చేశారు. తీరా ! ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు పూర్తయిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేనప్పుడు ఎందుకు వాగ్దానాలను ఇవ్వాలని ఆయన ప్రభుత్వంపై విమర్శలను గుప్పించారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక వాగ్దానాలు చేసిన కూటమి పార్టీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం చాలా దుర్మార్గమని మీరు ఇచ్చిన ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, వలి, ముజాహిద్, ఆసిఫ్ అలీ, సులేమాన్, మహబూబ్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎండిఓకు వినతి

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీ నల్లగుట్టపల్లి సమీపంలోని యానాది కాలనీ వాసులు తాగునీరు లేక అవస్థలు పడుతున్నారని ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి గిరిజన సంఘ నాయకుడు అమ్మనాయక్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఉన్న బోరు పాడైపోవడంతో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. స్థానిక రైతుల వద్ద నుండి నీటిని తెచ్చుకొని కాలయాపన చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొ న్నారు. వెంటనే పంపు సెట్టు మరమ్మతులు చేయించి దాహం తీర్చాలని కోరారు. వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్ కు ఆదేశించారు.

రేపు శివాలయంలో మృత్యుంజయ హెూమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర ఆలయంలో 23వ తేది అనగా రేపు ఆరుద్ర నక్షత్రం కనుక మృత్యుంజయ హెూమము ఉదయం 7:00 గంటలకు జరుగుతుందని కావున ఆసక్తి గల భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి అమ్మ వార్ల అనుగ్రహం పొందాలని ఆలయ ఈఓ కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహం పొందాలని, ఈ హెూమాలులు చేయించు కోవాలని అన్నవారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఎస్సార్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నాడు బెంగుళూరుకు చెందిన కారిజో ఎడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీ.టెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులు మరియు ఎంబీఏ వారికి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్(బీ.డీ.ఏ) ఉద్యోగాలకు ఏ.నిఖిత(ఈఈఈ), ఎస్.నసుల్లిన్ (సీఎస్ఈ), బీ.ముఖేష్(సీఎస్ఈ), ఎం.దివ్య శ్రీ(ఈసీఈ), ఎన్.ఎస్. కౌసర్ నయీమ్(ఎంబీఏ), జీ.సంధ్య(ఎంబీఏ), ఎస్.గైబు స్నీసా బేగం(ఎంబీఏ), మొత్తం 7మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.4లక్షలు వేతనం ఇవ్వబడు తుందని టీ.పీ.ఓ సునీల్ తెలిపారు. ఈ సంధర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విధ్యార్థులకు చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డీలు, అధ్యాపకులు అభినందించారు.



ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య నగరమైన ముంబైలో స్వాతంత్ర సమరయోధులు ఎంఎం లాల లజపతిరాయ్ స్థాపించినటువంటి మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘం ఏఐటీయూసీ అని బ్రిటిష్ కాలంలోనే పరిశ్రమల్లో కార్మికులకు యూనియన్లు ఏర్పాటు చేసి కార్మిక హక్కుల కొరకు అనేక సమ్మెలను ఆందోళన చేసి 44 చట్టాలను సాధించిన చరిత్ర కలిగినటు వంటి కార్మిక సంఘం, భారత దేశ స్వాతంత్ర కోసం,సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా, దేశంలో శ్రమ దోపిడీ లేని సమ సమాజం సోషలిజం కోసం మమేకమై పోరాటాలు త్యాగాలు చేసిన చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసి 105 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నియోజకవర్గంలోని అన్ని మండల నియోజకవర్గ కేంద్రాల్లో జెండాలు ఎగురవేసి సభలు, సమావేశాలు నిర్వహించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశ సంపద అయినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు, ఆటో హమాలి భవని నిర్మాణం, పంచాయతీ ,తోపుడు బండ్లు, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం చేతివృత్తి సంఘాలు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు కార్యదర్శులు వీరయ్య, సఫా, చేతి వృత్తి సంఘం నాయకులు కేశవ, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మండలంలోని టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీపీఎంఓ శశిభూషన్ రెడ్డి, స్టాటికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, డీపీఓ నారాయణ, ఏఎస్ఓ జాకోబ్‌లు తనిఖీ చేశారు. అనంతరం అక్కడి రికార్డులు పరిశీలించారు. అనంతరం కౌమారదశ లోని స్కూల్ విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మేరీ ఎల్లా, డాక్టర్ జయరాములు, డాక్టర్ కరిష్మా, ఆరోగ్య అధికారులు సాదు వెంకటేశ్వర్లు, నిర్మల, రఘు రాములు, సరస్వతి, నాగమ్మ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-నందలూరు : ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు వాలంటీర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం, (సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐటియూసీ)నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందు కలెక్టర్ చామ కుర్తి శ్రీధర్ ని కలిసి వాలంటీర్లు తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీలు 4 నెలలు కావస్తున్న ఇంకా నెరవేర్చలేదని, ఉద్యోగ భద్రత కల్పించకుండా కాలయాపన చేస్తుందని వాపోయారు. వాలంటీర్లకు త్వరగా ఉద్యోగ భద్ర కల్పించి విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించి ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం వాలంటీర్ల జీతం 10 వేల రూపాయలు చేయాలని కోరారు. నందలూరు మండలం నుండి పెద్ద ఎత్తున వాలంటీర్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ సభ్యులు సాయి కృష్ణ, సుబ్రహ్మణ్యం రెడ్డి, సూరి, సుధీర్, కమల్, సతీష్, సుధా, జబివుల్లా, కమల్ భాష, ప్రకాష్, మహిళా వాలంటీర్లు ఉమామహేశ్వరి, స్వప్న, సుధారాణి, పావని, కవిత ,అమ్ములు, ఎల్లమ్మ, వినిత ,సుజిత ,మాణిక్యమ్మ పాల్గొన్నారు.

విఘ్నేష్‌ను కఠినంగా శిక్షించాలి : మంచూరు

విశాలాంధ్ర-అట్లూరు : వైయస్సార్ జిల్లా బద్వేల్ సెంచురీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ సమీపంలో పెట్రోల్ దాడికి గురైన ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మ కడప రిమ్స్ హాస్పిటల్లో మృతి చెందిన విషయం తన మనసును కలచివేసిందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారా యణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయడం అంటే నిందితుడు విగ్నేష్,అతనికి సహక రించిన వారికి త్వరగా శిక్షపడేలా విచారణ త్వరగా పూర్తిచేయాలని,నిందితుడు విగ్నేష్ కి మరణశిక్ష స్థాయిలో శిక్షపడేలా హెూం మంత్రి వలగపూడి అనిత వైయస్సార్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఆదేశాలు జారీ చేయాలని, ఇలాంటి దుర్చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా భయపడేలా శిక్షలు ఉండాలని, విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని,విద్యార్థిని దస్తగి రమ్మ ఆత్మకు శాంతి కలగాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మంచూరి సూర్యనారాయణ రెడ్డితెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ అందించే సేవలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి అధికారులు ఆదేశించారు. సోమవారం మార్నింగ్ విసిట్లో భాగంగా కోటిరెడ్డి సర్కిల్ నుండి ఆర్టీసీ సర్కిల్, అప్సర సర్కిల్ వద్ద అపోలో మెడికల్ షాప్ పక్క వీధులు, కొండాయిపల్లి, విద్యుత్ నగర్, గురుకుల్ విద్యాపీఠ్ ప్రాంతాలను ఇంజనీర్ విభాగ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలిం చారు. కోటిరెడ్డి సర్కిల్ నుండి ఆర్టీసీ సర్కిల్ వరకు మెయిన్ రోడ్ స్వీపింగ్ పనులు ఉదయాన్నే జరిగేలా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు. కొండాయిపల్లి ప్రాంతంలో చెత్త పాయింట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా శానిటేషన్ అధికారులకు ఆదేశాలు. విద్యుత్ నగర్లో రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు. గురుకుల్ విద్యాపీఠ్ వద్ద వర్షపు నీరు నిలువ ఉండకుండా కల్వర్టు ఏర్పాటు చేసి, డ్రైనేజీ మరమ్మతులు చేయించాలని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ అధికారులకు ఆదేశాలు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ స్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ , అసిస్టెంట్ ఇంజనీర్ స్వరూప , సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5లక్షలు సహాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన జయంతి భర్త సంవత్సరం జూలై నెలలో కరెంట్ షాక్ తగిలి చనిపోయారు ఆమెకు ఆర్థిక సాయం గా అయిదు లక్షల రూపాయలు చెక్కును సోమవారం అందించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ. గత వైసిపి ప్రభుత్వంలో బాధితురాలకు నష్టపరిహారం గాని, పెన్షన్ గాని అందివ్వలేదన్నారు, వారి కుటుంబాన్ని ఆదుకోలేదన్నారు. గత నెల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మేము హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటిస్తున్న సమయంలో జయంతి కుమారుడు మా దగ్గరకి వచ్చి సమస్య మా దృష్టికి తీసుకొచ్చా రని తెలిపారు. అప్పుడే బాధితులకు హామీ ఇచ్చామని తెలిపా రు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ వారితో మాట్లాడి ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరపున జయంతికి వితంతు పెన్షన్ అందించేందుకు కృషి చేసి పెన్షన్ అందిస్తామని తెలిపారు.

...సురక్షితమైన సమాజం

(మొదటి పేజీ తరువాయి) యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబులు ్ఱ, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలో కనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమా ర్థాన్ని గుర్తిస్తూ కొని యాడుట మనందరి కర్తవ్యము అన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాలకు కుట్టు మిషన్లు, సైకిళ్లు, తదితర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామిలు పాల్గొని అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన సర్కిల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర శివారు లోని పులివెందుల రోడ్డులో నీ కెఎస్ ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లే బైపాస్ రోడ్డు సర్కిల్ ప్రమాదాలకు నిలయంగా మారిం ది. సర్కిల్ చుట్టు వేసిన చెట్లు ఏపుగా పెరగడంతో ఎటు చూసినా ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ స్థానికులు తెలుపుతు న్నారు. పులివెందుల రోడ్డులో ఇంజనీరింగ్ కళాశాలలు ఉండడంతో విద్యార్థిని విద్యార్థులు కాలేజ్ వెళ్లేటప్పుడు కాలేజీ నుండి వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు సంబంధిత మునిసిపల్ అధికారులు ఆ సర్కిల్ పై దృష్టి సారించి ఏపుగా పెరిగిన డిజైన్ మొక్కలను కత్తిరించినట్లయితే ప్రమాదాలు జరగ కుండా ఉండేందుకు వీలుంటుందని స్థానికులు అంటు న్నారు. సర్కిల్ ఇటు రాయచోటి రోడ్డు అటు పులివెందుల రోడ్డు ఇటు కడప రోడ్డు కమలాపురం పొద్దుటూరు వెళ్లే రోడ్లు ఉన్నందున ట్రాఫిక్ ఎక్కువగానే ఉంటుందని ఆ ఏరియా బైపాస్ కావడంతో వాహనాలు కూడా స్పీడ్ గానే వెళుతున్నాయని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఈ సర్కిల్ లో ఉన్న డిజైన్ కొరకు వేసిన చెట్లను కత్తిరించి నట్లయితే వాహనాలు ఎటువైపు వస్తున్నాయో చూసి గమనించి వెళ్లేందుకు వీలుంటుందని స్థానికులు తెలుపుతున్నారు మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు గమనించి డిజైన్ గా ఉన్న ఈ చెట్లను కత్తి రిస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని వాపోతున్నారు.

దోషిని శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ బాలిక దస్తగిరమ్మపై అమానుషంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన నిందితుడు విగ్నేష్ ని కఠినంగా శిక్షించాలని సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టిసి బస్టాండ్ ఆవరణ వరకు మదర్ థెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ప్రగతి శ్రీనివాస్, శ్రీరామ సాయి సేవా సమితి చైర్మన్ కాటసాని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన నిరసన ర్యాలీ కి సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘం నేతలు పిల్లి రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, కేశవులు, మాజీ సైనికులు కెప్టెన్ రాముడు, మాజీ సైనికులు, మహిళ శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి సూపర్వైజర్ లక్ష్మీదేవి, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గంగన్న, ఫణిరావు, ముత్యాల ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు భైరవ ప్రసాద్, మస్తాన్, పాత్రికేయులు పి. గురివిరెడ్డి, శ్రీకాంత్, బాలస్వామి, ఓబయ్య, తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దస్తగిరమ్మ మరణానికి కారణమైన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆ శిక్ష వల్ల ఏ ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా మళ్లీ ఇటువంటి కార్యక్రమాలు పునరావతం కాకుండా చూడాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్షలు పడితేనే తప్పు చేయాలన్న వణుకు పుడుతుందని పేర్కొన్నారు. ఆడపిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు చెందుతున్నారన్నారు. తెలంగాణలో జరిగిన ఎన్కౌంటర్ ఏపీలో జరిగినప్పుడే ఇలాంటి ఘటనలు మరల జరగవని వారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై దృష్టి పెట్టి వారు ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయాలపై ఆరా తీసినప్పుడే ఇలాంటి ఘటనలు జరగవన్నారు. అన్ని కేసులను పక్కనపెట్టి స్పెషల్ కోర్ట్ ఏర్పాటు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి, మహిళలు, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తుల నిరసన తెలియజేశారు.

సచివాలయాలపై సర్పంచులకు అధికారాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలోని సచివాలయా లపై సర్పంచులకు సర్వాధికారాలు ఇవ్వాలని గ్రామ పంచాయతీల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలని అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ శ్రీధర్ చామకూరికు వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వం సచివాల య వ్యవస్థను ప్రవేశపెట్టి సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించింది అయితే. గ్రామ సచివాల య వ్యవస్థ పైన సరియైన పర్యవేక్షణ నియంత్రణ లేక గ్రామాల్లో సచివాలయం ఉద్యోగుల పనితీరు అధ్వాన్నం గా తయారయింది. సచివాలయ వ్యవస్థలపై సర్పంచు లకు పూర్తి అధికారం ఇవ్వాలని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు మెరుగుపడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీ వ్యవస్థాపక అధ్యక్షులు వైవి బి.రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు పోరాటాలు, ఉద్యమాలు, చేసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్లు ద్వారా గ్రామపంచా యతీ సచివాలయంలో అజమాయిషి పనితీరు మెరుగు పడాలని, అవసరమున్న మేరకు సచివాలయ సిబ్బందిని ఉంచి గ్రామపంచాయతీకి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్లో కూడిన వినతీ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షు లు కోనంపేట సర్పంచ్ మోతుకూరు లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి పూలు కుంట సర్పంచ్ పూలుకుంట పార్థసారథి రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెమ్మాడ పల్లి సర్పంచ్ పల్లపు వాసు, ఉమ్మడి కడప జిల్లా సర్పం చుల సంఘం ఉపాధ్యక్షులు మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి, మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , కాకులారం సర్పంచ్ మల్ రెడ్డి ,దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, లక్కిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చంద్రాయుడు, కుర్నూతల సర్పంచ్ వెంకటరమణ, మోహన్ రెడ్డి, బి ఎర్రగుడి సర్పంచ్ రెడ్డయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ యెమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా కార్యాల యం నందు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించి ట్రైనింగ్ నిర్వహిం చటం జరిగింది.ఈ కార్యక్రమానికి టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు, అన్నవరం సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు హాజరయ్యారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రం లో శాంతి భద్రతలు క్షీణించడం ఆందోళన కలిగిస్తోం దని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నా రు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వ పాలన లో 74 సంఘటనలు జరగడం శోచనీయ మన్నారు. నందికొట్కూరు సంఘటన, పిఠాపురం అంశం నుంచి అత్తా కోడళ్లను మానభంగం చేసిన సంఘటన, పుంగనూరు, బద్వేలు సంఘటనలు ఇవన్నీ కూడా దారుణాతి దారుణంగా ఉన్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకుంటా మని ఒక స్టేట్ మెంట్ ఇచ్చేసి కంటితుడుపు చర్యగా మాట్లాడేసి చేతులు దులుపుకుం టున్నారన్నారు. అలాకాకుండా సంఘటనలు ఎందుకు,ఎలా జరుగుతున్నా యి, ఎలా అరికట్టాలన్న విషయాలపై జిల్లా ల వారీగా వరుస సమీక్షలు నిర్వహించి పోలీసులకు ఆదేశాలు ఇవ్వకపోవడం శోచనీ యమన్నారు. పోలీసులకు రాజకీయ నాయ కులు పూర్తి స్వేచ్చను అందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పసిపిల్లలు, మహిళలపైన అత్యాచారాలు జరుగుచుండ డం చాలా బాధ కలుగుతోందన్నారు. వరుసగా జరుగుతున్న సంఘటనల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

మృతిపై కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లి :మండల పరిధిలోని కుంటల ముందరలో నివసిస్తున్న గోపి (43) మృతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. కుంటల ముందరకు చెందిన గోపి తనను గ్రామానికి చెందిన కొందరు బెదిరిస్తున్నారని ఈనెల 9వ తేదీన ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు అయితే తమ మీద కేసు పెడతా వని బెదిరించడంతో పురుగుల మందు తాగడంతో వారి కుటుంబ సభ్యులు తిరుపతి ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు దీంతో వారి తల్లి భారతమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ది మదనపల్లి జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె : స్థానిక కదిరి రోడ్డులోని శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల నందు "సే నో టు డ్రగ్స్" పేరిట మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాన్నే కాక యావత్తు భారతదేశాన్ని మత్తు పదార్థాలు ఎలా నిర్వీర్యం చేస్తున్నాయో తెలియజేస్తూ డ్రగ్స్ లో వివిధ రకాలను గూర్చి,అవి పెద్దలకే కాక విద్యార్థుల మధ్య సైతం ఎలా చేర్చబడి వారిని డ్రగ్స్ కు బానిసలుగా మార్చుతున్నాయో విశదీకరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, బీటీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వై.ఎస్.మునిరత్నం ఈ డ్రగ్స్ బారినపడకుండా సమాజాన్ని కాపాడడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను గూర్చి వివరించారు.అనంతరం ఎన్.వై.కే ప్రతినిధి బండపల్లి సుభద్ర మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటికి అలవాటు పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి మరియు ఏవో గోపీనాథ్,ఇతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

వెలుగు చిన్నారులు,వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-మదనపల్లె : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు వెంకట్రామి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సతీమణి భారతి,కుమార్తె రెడ్డి సౌజన్య,అల్లుడు రెడ్డి శేఖర్ రెడ్డి వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు చిన్నారులను మరియు వృద్ధులను ప్రేమతో పలకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వీరికి కృతజ్ఞతలు తెలియజేసి,మెమెంటోని అందజేశారు.దాతలు మాట్లాడుతూ ఎంతోమంది వృద్ధులు,చిన్నారుల ఆలనా,పాలన చూస్తున్న ఉదయ మోహన్ రెడ్డి సేవలు అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,సోషల్ వర్కర్ గీత,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,వృద్దులు,చిన్నారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యాబోధన చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లె : స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి అక్షర యజ్ఞం స్టడీ సెంటర్స్ టీచర్లకి డాక్టర్ వితలం (శ్రీధర్ (ఇంపాక్ట్) మోటివేషనల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.టీచర్స్ అందరూ కూడా సునయాస పద్ధతులలో అక్షర యజ్ఞం పిల్లలకి ఎలా బోధించాలనే అంశాలపైన చక్కటి అవగాహన కల్పించారు.అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ మరపురి హేమశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి మోటివేషనల్ తరగతులు నేర్చుకొని పిల్లలకు మరింత సునయాసంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా స్ఫూర్తి ఫౌండేషన్ అక్షర యజ్ఞం ప్రాజెక్ట్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ అక్షర యజ్ఞం ద్వారా ఎంతోమంది పేద పిల్లలకి ఉచిత విద్యను అందిస్తున్న వావిలాల తేజస్విని మరియు స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఉయ్యూరి శ్రీవ్యాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని స్లమ్ ఏరియాలలో నిర్వహిస్తున్న అక్షర యజ్ఞం స్టడీ సెంటర్స్ పేదపిల్లలకు చాలా చక్కగా విద్యను ఉచితంగా అందించడంలో ఉపయోగపడుతున్నాయని, పిల్లలు సునయాస పద్ధతులలో మ్యాథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్,తూకాలు కొలతలు వంటివి ఎన్నో ప్రాక్టికల్ పద్ధతుల ద్వారా పిల్లలకు మరింత ఆహ్లాదాన్ని అందించి ఆటపాటలతో విద్యను బోధించడం చదువు పట్ల ఉన్న భయాన్ని పిల్లలకు దూరం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అక్షర యజ్ఞం ప్రాజెక్టు సిబ్బంది,డాక్టర్ వితలం శ్రీధర్,ఏపీడి స్వాతి,డైరెక్టర్ హేమ శేఖర్,ఇంచార్జ్ తేజవతి,కో-ఆర్డినేటర్లు,అక్షరయజ్ఞం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు

విశాలాంధ్ర- మదనపల్లె : అన్నమయ్య జిల్లాలో సంచలనం రేకెత్తించిన కురబలకోట చింతకాయల వ్యాపారి వేంపల్లి ఖాదర్ భాషా హత్య కేసులో సోమవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి కొండయ్య నాయుడు తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గంలోని కురబలకోటకు చెందిన నూర్ భాషా సులేమాన్ (44) గత 14 ఏళ్లుగా కువైట్ లో ఉంటున్నాడు. గ్రామంలో తనకున్న ఆరెకరాల వ్యవసాయ భూమిని స్థానికంగా ఉంటున్న వేంపల్లి ఫకృద్దీన్ కుమారుడు చింతకాయల వ్యాపారి వి. ఖాదర్ బాషా(26) కు ఏడాదికి రూ.15 వేలకు లీజుకు ఇచ్చాడు. ఇదిలా ఉండగా నెల రోజుల క్రితం సులేమాన్ కువైట్ నుండి వచ్చాడు. ఖాదర్ బాష ఆదీనంలో ఉన్న భూమిని తీసుకుని తన సడుగుడు కల్లూరి అబ్దుల్ రహీం అలియాస్ అబ్దుల్లా కు లీజ్ కు ఇచ్చేశాడు. దీంతో ఖాదర్ బాష ద్వేషం పెంచుకుని సులేమాన్ తో పాటు అతని భార్యను కించపరిచే విధంగా మాట్లాడాడు. దీంతో సులేమాన్ అవమాన భారంతో రగలి పోయాడు. ఎలాగైనా ఖాదర్ బాష ను అంతమొందించాలని సడుగుడు అబ్దుల్లా అతని స్నేహితుడు టేకుల పాలెం అరుణ్ కుమార్ (25) తో కలిసి హత్యకు కుట్ర పన్నారు. అనుకున్నట్లు గానే ఈనెల 18 రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ఖాదర్ బాషా స్థానిక మసీదుకు నమాజ్ కు వెళ్లి వస్తుండగా మాట్లాడే పని ఉందని స్కూటీలో ఎక్కించుకుని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి సమీపంలోని డంపింగ్ యార్డ్ కు తీసుకెళ్లారు. పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తులతో ఖాదర్ బాషా గొంతులో పొడిచి హత్య చేసి పరారయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. డాగ్ స్క్వాడ్, సాంకేతిక పరిజ్ఞానంతో హత్య కేసును ఛేదించారు. హత్యానంతరం బైక్ లో పరారవుతున్న నిందితులు రోడ్డు ప్రమాదానికి గురై పోలీసులకు చిక్కడంతో వారికి ఈ కేసును ఛేదించడం మరింత సులువుగా మారింది. పోలీసుల విచారణలో నిందితులు నేరం ఒప్పుకోవడంతో సులేమాన్, అబ్దుల్లా, అరుణ్ కుమార్ లను సోమవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకుని, రిమాండ్ కు తరలించారు. కేసును అతి త్వరగా చేదించిన సిఐ, ఎస్ఐ, సిబ్బంది ని డిఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ సర్కిల్ సీఐ రమేష్, ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెబాట

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల సమ్మెబాట పడుతామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ తెలిపారు. మదనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పైన గతంలో రెండు దఫాలు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకున్న పోవడంతో సోమవారం మున్సిపల్ కార్మికులతో మున్సిపల్ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగానికి సంబంధించిన నూని సోకులు, చెప్పులు పనిముట్లు ఇన్సూరెన్స్ లు తదితర సమస్యల పైన పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కల్పించాలని తెలిపారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గారిని మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన నూని. సోపులు. ఇవ్వాలని కోరారు. విజయవాడ వరద సహాయ చర్యల కోసం మదనపల్లి నుండి 70 మంది మున్సిపల్ కార్మికులని తీసుకెళ్లే అక్కడ పని చేయించిన కార్మికులకి రెండు జతల బట్టలు ఇవ్వాలన్నారు. ఇంతవరకు ఈకన్న పోవడం వల్ల వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు పృథ్వీరాజ్, సహాయ కార్యదర్శి ముబారక్, శేఖర్, ఓబులేసు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకే పల్లె పండుగ: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే పల్లె పండుగకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.మదనపల్లి నియోజక వర్గంలో వరసగా మూడో రోజు సీసీ రోడ్ల భూమి పూజ సంబరాలు కొనసాగాయి. రామసముద్రం,నిమ్మనపల్లి మండలాల్లో 85 రోడ్లకు భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేడు మదనపల్లి గ్రామీణ మండలంలో 65 సిసి రోడ్లకు భూమి పూజలు నిర్వహించారు.ఉదయం 8 గంటలకే సిటిఎం కస్పాలో సిసి రోడ్లకు భూమి పూజ ప్రారంభించిన ఎమ్మెల్యే సిటిఎం-1లో చిన్నాయన చెరువు పల్లి,సిటిఎం క్రాస్ రోడ్డు పంచాయతీలో కొత్తపేట,అడ్డగింటి వారిపల్లి, సోమలగడ్డ,దుబ్బిగానిపల్లి పంచాయతీలో ఎనుముల వారిపల్లి,కొత్తవారిపల్లి పంచాయతీలో ఎదురు గుమ్మలపల్లి, పోతబోలు పంచాయతీ సిద్దమ్మ గారిపల్లి,కొత్తగాండ్లపల్లి,బాలాజీ కాలనీ,ఇసుక నూతపల్లి,టి.ఎన్.ఆర్ కాలనీ,బసినికొండ,వలసపల్లి నవోదయ కాలనీ,కొత్తఇండ్లు,పెంచుపాడు ఈశ్వరమ్మ కాలనీ, కొత్తపల్లి పంచాయతీలలో 68 సీసీ రోడ్లకు భూమిపూజ నిర్వహించారు. ఎంపీపీ వెలుగు రెడ్డమ్మ చంద్ర,సర్పంచ్ ఆనంద పార్థసారథి,తెలుగుదేశం నేతలు ప్రభాకర్ రెడ్డి,రెడ్డి స్వామి,చల్లా నరసింహులతో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గ్రామా ల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని,ఇందుకు నిదర్శనమే మదనపల్లి నియోజకవర్గంలో 6 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఐదేళ్లలో వైసిపి పాలనలో మౌలిక వసతులు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలలోనే పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పార్టీలకతీ తంగా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని,రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.తట్టివారి పల్లి సచివాలయం వద్ద తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,తెలుగుదేశం నాయకులు నాదెండ్ల విద్యాసాగర్, షంషీర్,పెంచుపాడు స్వామి,జెసిబి వేణు,రఘుపతి నాయుడు, ఒంటిమిట్ట శ్రీనివాసులు,ప్రసాద్ నాయుడు,సహదేవ నాయుడు, జయరామ్ యాదవ్,రామాంజులు,తిమ్మ రాయుడు తెలుగు యువత మండల అధ్యక్షుడు వెంకటరమణ యాదవ్,రాయచోటి శశి కుమార్, పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ రీ సర్వే గ్రామ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- పీలేరు :ఫ్రీ ఓల్డ్ భూముల రీ సర్వే గ్రామ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. మండలంలో రీసర్వే పూర్తి అయిన 5 రెవిన్యూ గ్రామలలో (ఆవువారిపల్లి, మద్దెలచెరువు పాలెం, కావలిపల్లి, జాండ్ల, అగ్రహారం) రిసర్వే వలన వచ్చిన భూ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 23 నుంచి గ్రామ సభలు మండల తాసిల్దారు ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దారు, మండల సర్వే యరు, గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ తో కూడిన అధికారుల బృందంతో నిర్వహించబడునని తెలియజేశారు. గ్రామసభలలో స్వీకరించబడిన అర్జీలను అధికారులు నిర్ణీత గడువు లోపల పరిష్కరించుదురు. కావున రిసర్వే పూర్తయిన 5 గ్రామాల రైతులు తమ గ్రామంలోని గ్రామసభలో పాల్గొని ఈ సర్వేలో తమకు వచ్చిన సమస్యలను అధికారులకు అర్జీ ద్వారా విన్నవించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరినట్లు తహశీల్దారు తెలిపారు.

ప్రజా పంపిణీని సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పీలేరు: ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా నిబంధనల మేరకు ప్రజా పంపిణీని సక్రమంగా నిర్వహించాలని తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండల డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ నెలవారీ పంపిణీ పూర్తిచేయగా మిగిలిన నిత్యావసర వస్తువుల నిల్వలను తిరిగి సివిల్ సప్లయి గోదాములో అప్పగించాలని ఆదేశించారు. అవకతవకలకు ఎవరు పాల్పడినా కేసులు తప్పవని హెచ్చరించారు. డీలర్లకు సమస్యలు ఏవైనా ఉంటే తమ దష్టికి తీసుకురావాలని, ఎండీయూ ఆపరేటర్లను సమన్వయం చేసుకుని లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎండీయూ వాహనాలు నడిపితేనే వేతనాలకు సిఫారసు చేస్తామని, వాహనాలు నడపని వారికి ఆ నెలసరి వేతనానికి సిఫారసు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీలర్లు, ఎండీయూ వాహనదారులపై ఉందని స్పష్టం చేశారు. నెలకో సారి నిర్వహించే డీలర్ల సమావేశానికి డీలర్లు విధిగా హాజరు కావాలని తహశీల్దారు సూచించారు. సమావేశానికి హాజరు కానివారికి నోటీసులు జారీచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ డీటీ ఫజురుల్లా, డీలర్లు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయం దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ కు అభ్యంతరాలుంటే తెలపండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు చౌడేశ్వరి నగర్ లో ఉన్న చౌడేశ్వరి ఆలయాన్ని దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకుందెందుకు కమిటీ సభ్యులు దరఖాస్తు చేసుకున్నారని అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చట్టం 30/87 ప్రకారం పబ్లికేషన్, రిజిస్ట్రేషన్ పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 7రోజుల్లోపు జిల్లా దేవాదాయ శాఖ అధికారి కి లిఖితపూర్వకంగా తెలియచేయాలని ఆయన కోరారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-రామసముద్రం : పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు రామసముద్రం ఎస్ఐ వెంకట సుబ్బయ్య సోమవారం తెలిపారు. మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ కమతంపల్లి వద్ద పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. సీఐ రమేశ్ ఆదేశాలతో వెంటనే వెళ్లి పేకాట స్థావరం పై దాడులు జరిపి, 8మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. పట్టుబడ్డవారి నుంచి రూ.8,450 సీజ్ చేసి, ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

విశాలాంధ్ర - పీలేరు: పీలేరులో పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పీలేరు అర్బన్ సీఐ. యుగంధర్, పీలేరు అర్బన్ ఎస్.ఐ. బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ పోలీసు అమర వీరుల దినోత్సవం. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం శుభాకాంక్షలు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు.ఆ రోజును పురస్కరించుకుంటూ,విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది.1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు.వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 65 ఏళ్లు.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు.ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే.పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే.ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే.అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు.సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది,సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు.శాంతిభద్రతలను అదుపులో పెట్టడం,నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం.అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు తోపాటు విద్యను అందించండి

విశాలాంధ్ర-పీలేరు:హైకోర్టు ఆదేశాల మేరకు మరియు చిత్తూరు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు సోమవారం పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి ఏ మహేష్ జిల్లా పరిషత్ హై స్కూల్ మెయిన్ సదుం క్రాస్ లో ఉన్న స్కూలు మరియు గవర్నమెంట్ హై స్కూల్ లను అకాస్మితంగా సందర్శించడం జరిగినది. మధ్యాహ్న భోజనం పై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారంగా అలాగే మంచి ఆహారాన్ని అందించాలని తెలియజేశారు. అలాగే పిల్లలకి చదువుతోపాటు, ఆటలోన ముందుకు రాణించాలని తెలియజేశారు. అలాగే ఎంఈఓ స్కూల్స్ హెడ్మాస్టర్ వారిని పిలిపించి మధ్యాహ్న భోజనం పైన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సౌకత్ అలీ, మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ సురేంద్ర రెడ్డి, గవర్నమెంట్ హై స్కూల్ హెడ్మాస్టర్ వీజీ నటరాజన్, పర లీగల్ వాలంటరీస్, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

టిడిపిలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు : ఎమ్మెల్యే నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: టిడిపిలో నల్లారి కుటుంబాన్ని నమ్ముకున్న వారికీ మరియు తెలుగుదేశం పార్టీలో ఉండే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు. సోమవారం తిరుపతి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన పీలేరు పట్టణం లోని పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు నాయకులు నేతలు నల్లారి అభిమానులు టిడిపి కార్యకర్తల తో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల అయిందని గత ప్రభుత్వంలో ఖజానా ఖాళీ చేసి ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి 164 సీట్లు ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ అమలు జరుగుతుందని అందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయముతో ఉందని తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారని అలాగే సూపర్ సిక్స్ పథకంలో దీపావళికి ఉచిత మూడు సిలిండర్లు ఇచ్చే పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని అన్ని విధాల నిధులను సమకూరుస్తూ అతి త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి టిడిపి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో కుప్పం కంటే తర్వాత స్థానం పీలేరుకె ప్రత్యేక స్థానం ఉండాలని అందుకు ప్రతి కార్యకర్త ఇందుకు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.ఏదైనా సమస్యలు వస్తే నేరుగా తనకు సంప్రదించవచ్చునని ఆ సమస్యకు తగిన పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు పట్టణ మండల పార్టీ అధ్యక్షులతోపాటు నాయకులు టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు నల్లారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్‌ను కలిసిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాకు విచ్చేసిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్‌ను మర్యాదపూర్వకంగా సోమవారం పిజిఆర్ఎస్ హాల్ నందు కలిశారు. ఈ సందర్భంగా "ఇండియన్ ఎయిర్ ఫోర్స్" నందు ఉద్యోగ అవకాశాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కు విచ్చేసిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్‌లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి "ఇండియన్ ఎయిర్ ఫోర్స్" కిట్ ను అందజేసి పోస్టర్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. తదుపరి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్‌లు ఉదయం అన్నమయ్య ఇంగునీరింగ్ కళాశాల నందు, మధ్యాహ్నం ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "ఇండియన్ ఎయిర్ ఫోర్స్" నందు ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్ లతో పాటు జిల్లా ఉపాధి అధికారి ఎం. సురేష్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి శ్రీమణికంఠ, స్టెప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులను తొలగించాలని విద్యార్థులు,సిపిఐ ర్యాలీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మద్యం షాపులను వెంటనే తొలగించాలంటూ సిపిఐ అధ్వర్యం లో కళాశాల విద్యార్థిని విద్యార్థులు,సిపిఐ నాయకులు స్టేట్ బ్యాంక్ నుండి ప్రధాన రహదారి గుండా టోల్ గేట్ వరకు అక్కడ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య, తుమ్మల కృష్ణ చైతన్య, రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మద్యం షాపులకు అనుమతులు ఇచ్చి ఇండ్ల మధ్య, కళాశాల సమీపంలో, జనసంచారం ఉన్న ప్రాంతాలలో మద్యం షాపులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం, వివాదాలకు అజ్యంపోచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల, మహి ళల జీవితాలతో ఆటలాడు కోవద్దని ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించారు.మద్యం షాపులను తొలగించక పోతే ప్రభుత్వ కార్యాల యాలను, ప్రధాన రహదారులను దిగ్బంధం చేస్తామన్నారు. తహశీల్దా రు ఎస్ మహబూబ్ చాంద్ కు వినతిపత్రం అందజేసి ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని విరమించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిప్పన ప్రసాద్,ఎం జయరామయ్య,కె వెంకట రమణ,ఎం రాజేశ్వరి,మండల సహాయ కార్యదర్శి వినయ్ ర్యాలీలో పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాలెంటీర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : వాలంటీర్లుగా గ్రామ స్థాయిలో ప్రజలకు కీలకంగా సేవలు చేసామని అది గుర్తించే టిడిపి మేనిఫెస్టో లో వాలంటీర్లను విధుల్లోకి తీసుకుం టామని హామీ ఇచ్చారు, తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. కడప కలెక్టరేట్ వద్ద సోమవారం జరిగిన ఆందోళనలో వారు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో ప్రజలకి నిశ్వార్ధంతో ప్రజలకు సేవ చేశారని, ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా వున్నారన్నారు. వారిలో మంచి విద్యార్హతలు వున్నవారున్న రన్నారు. ఒక పార్టీకి అనుబంధంగా పని చేశారనేది అవాస్తవం అని కొంత మంది అలా చేస్తే అందరికి ఆపడం చాదించడం దారుణం అన్నారు. ఏ పార్టీకి సంభందం లేని నిరుద్యోగులే వీరంతా అని అన్నారు. తొందరలో జరిగే క్యాబినెట్ సమావేశం నిర్ణయం చేయాలని,మానిఫెస్టో లో చెప్పినట్లుగా 10 వేల వేతనం తో తిరిగి విధుల్లోకి తీసు కోవాలన్నారు. అదే విధంగా నాలుగు నెలలుగా ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వాలని కోరారు... ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దస్తగిరి, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, సుబ్బయ్య,ఏపీ స్టేట్ కన్వినర్ ప్రభా వతి, బద్వేల్ ఇంచార్జి చంటీ, సికె దీన్నే మండలం ఇంచార్జ్ బాలు,ఒంటిమిట్ట ఇంచార్జ్ వీర అంజనమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం, సుబ్బారాయు డు, రవి కుమార్ రెడ్డి, సుధీర్, నవీన్, యాష్మిన్, సావిత్రి, వెంకటసుబ్బయ్య, అశోక్, హరినాధ్, దస్తగిరి, ఈశ్వరయ్య, శివమ్మ, రాజేశ్వరి, జ్యోతి, మాధవి, సుప్రియ, జావీద్ అహ్మద్, నాగేంద్ర, వెంకటేష్, కార్తిక్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తాసిల్దార్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర - సుండుపల్లె: గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని మడితాడు గ్రామ పంచాయతీ వానరాచపల్లి బిడికి సమీపంలో 40 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం గోడ కూలి పోయింది. గ్రామస్తులు గోడ నిర్మాణం చేయాలని అనుకుంటే అదే గ్రామానికి చెందిన ఓ పోలీసు అధికారి అడ్డుకుంటున్నారని గ్రామస్తులు సోమవారం తాసిల్దార్ దైవాదినం కు వినతి పత్రాన్ని అందజేశారు. గత 40 సంవత్సరాల క్రితం గ్రామస్తులు ఆలయాన్ని నిర్మించుకున్నారు. ప్రతినిత్యం ఆలయంలో గ్రామస్తులు పూజలు చేస్తున్నారు. తుఫాను కారణంగా శివాలయం గూడ కూలిపోయింది. ఆ గోడ నిర్మాణానికి గ్రామ పెద్దలు, మరియు యువకులు, విద్యార్థులు సొంత డబ్బుతో పనులు చేయాలనుకుంటే పక్కన భూమి ఉన్న వ్యక్తి అడ్డుపడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. దైవ కార్యక్రమానికి ఈ విధంగా అడ్డ చెప్పడం సమంజసం కాద న్నారు. ఈ శివాలయం నిర్మించేటప్పుడు పక్కన భూమి కలిగిన రైతు ఎటువంటి అభ్యంతరం సృష్టించలేదు. అనివార్య కారణాల వలన ఆ రైతు తన భూమిని అమ్మేశాడు. ఆ భూమిని కొన్న ఓ పోలీసు అధికారి ప్రస్తుతం అక్కడ ఆలయ మరమ్మతులు చేయడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అడ్డుపడకుండా చూడాలని తాసిల్దారును కోరారు. మంగళవారం వచ్చి ఫిర్యాదు పై విచారణ నిర్వహిస్తానని తాసిల్దార్ గ్రామస్తులకు తెలిపారు.

ఆధార్ నవీకరణకు మరోఅవకాశం

- నేటి నుండి 26వరకు ప్రత్యేక శిబిరాలు
- సద్వినియోగం చేసుకోవాలి : ఈఓపీఆర్‌డి రంతుల్లయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ పథ కాల నుంచి లబ్ధికి బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు, విద్య, ఉద్యోగాల్లో ప్రవేశాలకు ఆధార్ తప్పని సరి అయింది. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోయినా..అందులో సాంకేతిక తప్పిదాలు ఉన్నా..తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రతిఒక్కరికీ ఆధార్‌కార్డు ఉండాలని ఇప్పటికే తీసుకొని చాలాకాలమైన వారు నవీకరించు కోవాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా చాలా మంది ముందుకు రావడం లేదు. ఆధార్ అవసరమైనప్పుడు ఆ ఇబ్బందులేమిటో తెలుస్తుంది. ఇంటికి చేరువలోనే శిబిరాల్లో ఆధార్‌కార్డులను ఏర్పాటు చేసినా సద్వినియోగం చేసుకోవడం లేదు. గతంలో పూర్తిస్థాయి సమాచారం పొందుపరచకపోవడంతో చాలా వరకు తిరస్కరణకు గురయ్యాయి. గతంలో ప్రత్యేకశిబిరాల్లో నమోదు చేసుకున్న వారు సరైన ధృవపత్రాలు సమర్పించకపోవడం, ఇతరత్రా సాంకేతిక కారణాలతో 5 నుంచి 10శాతం తిరస్కరణకు గురైనట్లు గుర్తించారు. తరువాత సిబ్బందికి శిక్షణ అవసరమని తేల్చారు. ఆధార్‌కార్డుకు వయసుతో నిమిత్తం లేదు. అప్పుడే పుట్టిన పిల్లలకు కూడా బాల ఆధార్ తీసుకునే వీలుంది. ఐదేళ్లలోపు పిల్లల వేలిముద్రలు నిక్షిప్తం కావు. ఐదేళ్లు దాటాక వీరంతా బయోమెట్రిక్ నవీకరించు కోవాల్సి ఉంటుం ది. ఆధార్‌నమోదు చేసుకొని పదేళ్లు దాటిన వారు తమ వేలిముద్రలు, కనుపాపలు పునర్ స్వీకరణ (రీ క్యాప్చరింగ్) చేయించుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ శిబిరాలు కొత్త ఆధార్ కార్డుల నమోదు, వేలిముద్రల నవీకరణ, చిరునామాలు, ఆధార్‌పై వ్యక్తిగత చిత్రం నవీకరణ, చరవాణి సంఖ్య మార్పు, ఇతరత్రా వాటిని పరిష్కరించుకొనేందుకు దోహదపడతాయి. శిబిరాలను ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ పర్యవేక్షిస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి : సాధ్యమైనంత ఎక్కువ మందికి సేవలందేలా చూడాలని అధికారులు భావిస్తున్నా రు. ఆదరాబాదరాగా ఆధార్‌కేంద్రాలకు పరుగులు తీస్తున్న పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 22 నుంచి 26 వరకు నాలుగు రోజుల పాటు మండల పరిధిలోని చిలమకూరు, చిన్నదండ్లూరు, నిడిజువ్వి గ్రామ సచివాలయాల వద్ద ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఈవోపీఆర్‌డీ రంతుల్లయ్య తెలిపారు.ఆదార్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లుఆయన వివరించారు.శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలని ఆయనకోరారు.

పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గాలివీడు: తుపాను సమయంలో పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డా.టి.భాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని తూముకుంట నాయునివారి పల్లెలో ఆదివారం పిడుగు పడిన ప్రమాదంలో 18 పొట్టేళ్లు మృతి చెంది,పశువుల కాపరి గాయపడిన దృష్ట్యా సోమవారం ఆగ్రామంలో పశువుల కాపరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను,అధిక వర్షాలు వచ్చే సమయంలో మెరుపులు,పిడుగుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షం వచ్చేటపుడు పొలాల్లో ఉన్న రైతులు, కూలీలు,పశువుల కాపరులు దగ్గరలో ఉన్న భవనానికి చేరుకోవాలన్నారు.చెట్ల క్రిందకు ఎటువంటి పరిస్థితుల్లో వెళ్లకూడదన్నారు.కొండలు పర్వత ప్రాంతాలు మీద ఉంటే వేగంగా దిగువకు వచ్చేయాలన్నారు.సెల్ ఫోన్లలో సంభాషించరాదన్నారు.ఎత్తైన టవర్లు,విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

పిఆర్టియూ జిల్లా అధ్యక్షుడిగా సూర్యుడు నాయక్

విశాలాంధ్ర- సుండుపల్లె: అన్నమయ్య జిల్లా పిఆర్టియూ అధ్యక్షుడిగా సూర్యుడు నాయక్ ను ఎంపిక చేయడంపై రాయవరం జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. సోమవారం రాయవరం హైస్కూల్లో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ జిల్లా పిఆర్టియూ ఉపాధ్యాయ సంఘానికి ఎంపిక కావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన పాఠశాల సిబ్బందికి వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సంఘ సభ్యులకు మరియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నాయక్, ప్రధానోపాధ్యాయుడు అమ్ము నాయక్, రాజశేఖర్ ఆదినారాయణ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.